హోరెత్తిన జగన్నినాదం

- జై జగన్ అంటూ తరలి వచ్చిన జనం
- మండుటెండలో ఎదురుచూపులు
- అందరికీ అభివాదం చేసిన జగన్

పెరవలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం ప్రజలు ఎదురుచూపులతో పాటు జై జగన్ అంటూ నినాదాలతో పెరవలి మండలం మార్మోగింది. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో అడుగు పెట్టిన వెంటనే ఆయనకు ప్రజల బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఆయన బస్సులో నుంచే అందరికీ అభివాదం చేశారు. పెరవలిలో ముఖ్యమంత్రి పర్యటన కోసం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జిల్లా ఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో పోలీసులను ఏర్పాటు చేసి, రోడ్డుకి ఇరు వైపులా ఉండే భవనాలపై పోలీసులు పహారా ఉండడంతో పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా పగ్బందీగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్ పెరవలిలో 11.39 నిముషాలకు వచ్చిన వెంటనే రోడ్డు పక్కన ఉన్న కార్యకర్తలు నినాదాలు చేశారు. మహిళలు అభయాంజనేయ స్వామి ఆలయం పైకి ఎక్కి మరీ జగన్‌కు సంఘీభావం తెలిపారు. అనంతరం ఖండవల్లి సెంటర్‌కు 11.40 గంటలకు రాగా జనం పెద్ద ఎత్తున రావటం అక్కడ అందరికీ జగన్ నమస్కరించారు. అన్నవరప్పాడు సెంటర్‌కు 11.54 గంటలకు రావడంతో అక్కడ జై జగన్ అంటూ నినాదాలు చేయడంతో నమస్కరించారు. అనంతరం కోనసీమ జిల్లా గోపాలపురం మీదుగా రావులపాలెం వెళ్లారు. ఆ పర్యటన అద్యంతం ఎంతో ఆసక్తిగా జరిగింది.



పెరవలిలో జగన్ కోసం ఎదురు చూస్తున్న మహిళలు



పెరవలిలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన వెంటనే నినాదాలు చేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



పెరవలిలో బస్సులో నుంచి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



పెరవలి సెంటర్‌లో పోలీసులకు ఆదేశాలు ఇస్తున్న తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ జగదీష్



ఖండవల్లి సెంటర్‌లో జగన్ కోసం ఎదురు చూస్తున్న దివ్యాంగుడు

అట్టహాసంగా తలారి నామినేషన్



కొవ్వూరులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు



కొవ్వూరులో సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ్‌కి నామినేషన్ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు రాజీవ్ కృష్ణ, ఎమ్మెల్యే రాజా

- అట్టహాసంగా తలారి నామినేషన్
- జనసంద్రమైన కొవ్వూరు
- తరలివచ్చిన పార్టీశ్రేణులు, అభిమానులు
- మార్మోగిన జై జగన్ నినాదాలు

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు నామినేషన్ ఘట్టం గురువారం అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గ నలుమూల నుంచి వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. దీంతో కొవ్వూరు జనసంద్రంగా మారింది. ప్రధాన రహదారులనర్నీ అభిమానులతో నిండిపోయాయి. మెరక వీధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వెంకట్రావు ర్యాలీ ప్రారంభమైంది. డప్పులు, తీన్‌మార్ వాయిద్యాలతో పార్టీ శ్రేణుల మధ్య ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ముందుగా క్యాంపు కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం వినాయకుడి గుడిలో పూజలు చేసి ర్యాలీ ప్రారంభిం చారు. దారి పొడవునా వెంకట్రావుకి మహిళలు, జనం పూలు చల్లుతూ నీరాజనం పట్టారు. యువకులు వైఎస్సార్ సీపీ జెండాలు పట్టుకుని కేరింతలు కొడుతూ మోటారుసైకిళ్లపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తలారి వెంకట్రావు పార్టీ శ్రేణులు, అభిమానులతో సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ వెంకట్రావుకి చాగల్లు మండల వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వ రరావు ప్రతిపాదించారు. వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎస్.రాజీవ్ కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, గంగ్రోతు సురేంద్రకుమార్ పాల్గొన్నారు. వెంకట్రావు భార్య పరంజ్యోతి పేరున మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమెకు కొమ్మిరెడ్డి పరశురామారావు ప్రతిపాదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసి రాజు, తాతా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో జెడ్పీ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, చాగల్లు ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ సభ్యురాలు బొంత వెంకటలక్ష్మి, నాయకులు గారపాటి శ్రీనివాసరావు, ఉప్పులూరి సూరి బాబు, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, కాకర్ల వెంకటేశ్వరరావు, పోసిన శ్రీకృష్ణ దేవరాయులు, ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు రుత్తల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వూరులో రెండో సెట్టు నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు సతీమణి పరంజ్యోతి



వేగేశ్వరపురం నుంచి నామినేషన్‌కు ర్యాలీగా తరలి వెలుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

నామినేషన్ కార్యక్రమానికి తరలిన నాయకులు

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు నామినేషన్ కార్యక్రమానికి గురువారం మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కారులు, బైకులపై అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వేగేశ్వరపురం నుంచి సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, బల్లిపాడు నుంచి సర్పంచ్ ఎల్లిన శివ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. మలకపల్లి నుంచి కుంటముక్కల కేశవనారాయణ, ప్రక్కిలంక నుంచి యాళ్ల బాబురావు, పెద్దేవం నుంచి ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, తోట రామకృష్ణ, కల్లూరి సుబ్రహ్మణ్యం, గజ్జరం నుంచి గండి రాంబాబు, శ్రీహరి, తిరుగుడుమెట్ట నుంచి వల్లభశెట్టి శ్రీనివాస్ చిన్ని, కొఠారు సత్యనారాయణ, తాడిపూడి, అన్నదేవరపేట, తాళ్లపూడి గ్రామాల నుంచి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, దేవరాయులు, పిట్టా శ్రీనివాస్, నామా శ్రీనివాస్ తదితరులు తరలివెళ్లారు.

ఎన్ని కూటములు జతకట్టినా గెలుపు మాదే..

- అత్యధిక మెజార్టీయే మా లక్ష్యం
- ప్రతి ఒక్కరికీ లబ్ధి అందించిన ప్రభుత్వం
- గెలుపుపై వైఎస్సార్ సీపీ అభ్యర్థుల ధీమా

నిడదవోలు/కొవ్వూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు తలారి వెంకట్రావు, జి.శ్రీనివాసనాయుడు పేర్కొన్నారు. గురువారం నిడదవోలు, కొవ్వూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా జి.శ్రీనివాస్‌నాయుడు, తలారి వెంకటరావుల నామినేషన్ కార్యక్రమం జరిగింది. నామినేషన్ ఘట్టానికి రెండు నియోజకవర్గాల నుంచి అశేష జన వాహిని తరలి వచ్చారన్నారు. ఈ కార్యక్రమానికి రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థులు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లో గెలుపు కోసం ఆలోచించడం లేదని, అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఎమ్మెల్యేశ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ 2019లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సంక్షేమ పథకాలతో అందించడమే కాకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఎన్ని పార్టీలు ఏకమైన కొవ్వూరులో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపడం ఎవరితరం కాదన్నారు.



జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు , రాజానగరం ఎమ్మెల్యే

అఖండ విజయం ఖాయం



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమం, విద్య, వైద్యంపై చూపిస్తున్న నిబద్ధతను ప్రజలంతా ఆకర్షిస్తున్నాయన్నారు. మరోసారి జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలనను కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు. ఈనెల 22వ తేదీన పార్లమెంటు అభ్యర్థిగా 10.43 నిమిషాలకు నామినేషన్ దాఖలు చేస్తున్నానని, నామినేషన్‌కు పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

– గూడూరి శ్రీనివాస్ ,వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి

నేడు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత నామినేషన్

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం(66–ఎస్సీ) అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్టు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటలకు దేవరపల్లి మండలం యర్నగూడెంలోని క్యాంపు కార్యాలయం నుంచి గోపాలపురంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి భారీ ర్యాలీగా వెళ్లనున్నట్టు ఆమె తెలిపారు. అక్కడ నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్టు ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 8 గంటలకు యర్నగూడెం క్యాంపు కార్యాలయానికి చేరుకుని స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఉత్సాహంగా శ్రీనివాస్‌నాయుడి నామినేషన్

- పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ
- అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు
- నిడదవోలు పట్టణంలో పోటెత్తిన జనం

నిడదవోలు: నిడదవోలు పట్టణం జన సంద్రమైంది. ఎటు చూసిన జనం, ఎక్కడ చూసినా రెపరెపలాడిన వైఎస్సార్ సీపీ జెండాల పోటెత్తింది. వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఉత్సాహం, అభిమానంతో వచ్చిన అనేక మంది ప్రజల మధ్య వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. నియోజకవర్గంలోని నిడదవోలు పట్టణం, నిడదవోలు, ఉండ్రాజవరం పెరవలి మండలాల నుంచి ఉదయం 9 గంటలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ర్యాలీ గణేష్ చౌక్ సెంటర్, ఆర్వోబీ, పోలీస్టేషన్, గాంధీబొమ్మ సెంటర్ మీదుగా 11 గంటలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుంది. ముందుగా స్థానిక గణేష్‌చౌక్ సెంటర్‌లో శ్రీపూజా గణపతి, కుమార స్వామివార్ల ఆలయంలో ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు, సుమలత దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ర్యాలీలో రెండోసారి నామినేషన్ వేస్తున్న ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడుపై పార్టీ అభిమానులు అడుగడునా పూలవర్షం కురించారు. రెండోసారి ఎమ్మెల్యే అభ్యరిగా అవకాశం ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, భారీగా తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కుమారుడు వరుణ్ సాయి, న్యాయవాది టీఎస్‌వీ ప్రకాష్ తదితరులతో కలిసి ఉదయం 11.07 గంటలకు శ్రీనివాసనాయుడు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

ఉప్పొంగిన ఉత్సాహం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండోసారి జి.శ్రీనివాస నాయుడు నామినేషన్ దాఖలు చేయడంతో నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్సాహం ఉప్పొంగింది. డప్పు వాయిద్యాల మధ్య యువత కేరింతలు, నృత్యాలు చేశారు. మహిళలు, వృద్ధులు, అభిమానులు ఆనందోత్సాహాల మధ్య భారీ ర్యాలీ సాగింది. ర్యాలీలో శ్రీనివాసనాయుడు అందరికీ అభివాదం చేసుకుంటూ పాదయాత్రగా ముందుకు సాగారు. ఈ ర్యాలీ సాగుతున్నంత సేపు పట్టణంలోని రోడ్లు కిక్కిరిసిపోయాయి. ఎటు చూసినా కార్యకర్తల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు చీర్ల రాధయ్య, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, ఎమ్మెల్యే సోదరుడు సీతారాం, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, నిడదవోలు, ఉండ్రాజవరం మండల కన్వీనర్లు అయినీడి పల్లారావు, నందిగం భాస్కర రామయ్య, ఎంపీపీ కర్నర్ల ప్రసాద్, జెడ్పీటీసీ కొయ్యే సూర్యారావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముళ్లపూడి శ్రీనివాసచౌదరి, పార్టీ యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నంగులూరి తరుణ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, షేక్ వజీరుద్దీన్, గాజుల రంగారావు, సుంకవల్లి శ్రీహరి, పెన్మత్స చందు, మన్యం సూరిబాబు, షేక్ చాన్‌బాషా, కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, బిర్రె పార్వతి, గోపిరెడ్డి శ్రీనివాస్, గంగుల గోపీయాదవ్, యాళ్ల రామారావు, గుర్రం రజని, కొమ్మిశెట్టి రాము, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణనాయక్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు



పట్టణంలో భారీ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు



మోర్త నుంచి ఆలపాటి నరేంద్ర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా తరలివెళుతున్న పార్టీ శ్రేణులు

నామినేషన్‌కు తరలిన నాయకులు

పెరవలి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ నాయకుడు గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ వేయడానికి సిద్ధమవడంతో పెరవలి మండలం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ఆటోలు, మోటారు సైకిళ్లు, కార్లలో బయలుదేరి నిడదవోలు వెళ్లారు. మండలంలో నుంచి సుమారు 2వేల పైగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

ఉండ్రాజవరం: వైఎస్సార్ సీపీ నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా జి.శ్రీనివాస నాయుడు నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ఎత్తున తరలివెళ్లారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, నాయకులు ఆలపాటి నరేంద్ర, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరుల ఆధ్వర్యంలో 15 గ్రామాల నుంచి కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై భారీ ర్యాలీగా తరలివెళ్లారు.



గణేష్‌చౌక్ సెంటర్‌లో గణపతి, కుమార స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు, సుమలత దంపతులు



అజ్జరంలో ఎమ్మెల్యే నామినేషన్‌కు వెళ్లడానికి జెండా ఊపుతున్న నాయకులు

మన భవిష్యత్ మన చేతుల్లోనే..

నిడదవోలు రూరల్: మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉందని, మే 13న జరిగే ఎన్నికల్లో మేలు చేసే వ్యక్తులను ఎన్నుకుంటే వచ్చే ఐదేళ్లు మన జీవితాలతో పాటు రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్ అన్నారు. సమిశ్రగూడెం గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడులకు మద్దతుగా గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని కోరారు. ఈ ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కస్తూరి సాగర్, కొత్తపల్లి సత్యనారాయణ, రావిపాటి శ్రీను, దేశాబత్తుల నాగు, వడలి అంబేద్కర్, గెద్దం రవీంద్ర, అరుగొలను రమేష్, షేక్ రహీం, నజీరుద్దీన్‌ఖాన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిడదవోలు రూరల్: మండలంలోని కోరుమామిడి, సూరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ వైర్లు మరమ్మతుల నిమిత్తం ఈనెల 19వ తేదీన శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోరుమామిడి, కంసాలిపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు.

క్లుప్తంగా

నగదు స్వాధీనం

నల్లజర్ల: అనంతపల్లి శివారు వీరవల్లి టోల్ ప్లాజా వద్ద గురువారం ఉదయం వాహన తనిఖీల్లో భాగంగా ఒక పాలవ్యాన్‌ను చెక్ చేయగా డ్రైవర్ పేరాపు రాజు వద్ద రూ.58,565లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మొత్తాన్ని ఫ్లెయింగ్ స్క్వాడ్‌కు అప్పగించినట్టు చెప్పారు.

చికిత్స పొందుతూ జట్టు కార్మికుడి మృతి

దేవరపల్లి: భవనంపై నుంచి ప్రమాదవశాత్తూ జారిపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరపల్లికి చెందిన గొల్లా శ్రీనివాస్(42) బుధవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన గొల్లా శ్రీనివాస్ మార్కెట్లో జట్టు పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 12వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఇంటి భవనంపైకి ఎక్కాడు. అక్కడ నుంచి ప్రమాదవశాస్తు కాలు జారీ కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం 108లో గోపాలపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్టు ఎస్సై కె.శ్రీహరిరావు తెలిపారు. మృతుడు శ్రీనివాస్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

11న మెగా లోక్ అదాలత్

కొవ్వూరు: వచ్చే నెల 11వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు జిల్లా తొమ్మిదో అదనపు జడ్జి ఎన్.శ్రీనివాసరావు తెలిపారు. పరిష్కరించుకోదగిన క్రిమినల్ కేసులతో పాటు అన్నీ రకాల సివిల్ కేసులు, ప్రమాద బీమా, చెక్ బౌన్స్, ఫైనాన్స్, బీఎస్ఎన్ఎల్ కేసులతో పాటు రాజీ పడిన అన్నీ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు.

వీరబ్రహ్మంగారి ఆలయం సందర్శన

నల్లజర్ల: బ్రహ్మంగారి మఠం 8వ తరం వంశస్తులు, ప్రస్తుత మఠాధిపతి వీరభద్రస్వామి తన సతీమణి లక్ష్మీభ్రమరాంబికతో కలసి గురువారం సాయంత్రం అనంతపల్లిలోని వీరబ్రహ్మంగారి ఆలయాన్ని సందర్శించారు. భక్తులతో మాట్లాడారు. కాలజ్ఞాన విషయాలు పద్యాల రూపంలో వెల్లడించారు.

గ్యాస్ లీకై ముగ్గురికి గాయాలు

గోపాలపురం: ఇంటిలో గ్యాస్ బండ లీకైన సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు గాయాలైన సంఘటన వాదాకుంట గ్రామంలో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. వాదాలకుంట గ్రామానికి చెందిన నామాల నిర్మల వంట చేస్తుండగా గ్యాస్ బండకు ఉన్న పైపు లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటల్లో చిక్కుకున్న తల్లిని కాపాడటానికి కుమార్తె కల్యాణి, కుమారుడు కార్తీక్‌లు ప్రయత్నించడంతో వారు కూడా మంటల్లో చిక్కుకుని గాయాలకు గురయ్యారు. వీరి ముగ్గురినీ గోపాలపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా తల్లి నిర్మల శరీరం 80 శాతం వరకూ కాలిపోవడంతో ఆమెను మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. తీవ్ర గాయాలైన నిర్మల పక్షవాతంతో బాధపడుతున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు.

ఘనంగా జీవీ జన్మదిన వేడుకలు



మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న మంత్రి తానేటి వనిత, చిత్రంలో జీవీ

దేవరపల్లి: విశాఖ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ) జన్మదిన వేడుకలను గురువారం యర్నగూడెంలోని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ తానేటి వనిత క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మంత్రి వనిత కేక్ కట్ చేసి జీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పల్లంట్లలో స్వగృహంలో జీవీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

నిడదవోలు: సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నిడదవోలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్.వెంకటరమణ నాయక్ తెలిపారు. గురువారం నియోజకవర్గ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే విధానంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నామినేషన్లను స్వీకరించే గదిలో వీడియో రికార్డు చేస్తున్నామని, ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని చెప్పారు. అభ్యర్థి తోపాటు నలుగురు వ్యక్తులు మాత్రమే ఆర్ఓ ఆఫీస్‌లోకి అనుమతిస్తామన్నారు. ఈనెల 25న చివరితేదీ కాగా, ఈనెల 26న నామినేషన్ల పరిశీలన, ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణకు ఉంటుందని, అదే రోజున పోటిలో ఉండే అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తామని ఆర్వో వెంకటరమణనాయక్ పేర్కొన్నారు.